మానేరు **జనత**®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

10.4.2026 శుక్రవారం Friday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 350 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్


## ఉత్కంఠ పోరులో లక్నోకు విజయం





# కాళేశ్వరంపై కదలిక

- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు మరమ్మతులు చేపట్టండి
- వర్షాకాలం నాటికి అందుబాటులోకి తీసుకురావాలి
- నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం పనులు పూర్తి చేయండి
- ప్రత్యేక కార్యాచరణ రూపొందించండి
- ఉన్నతస్థాయి సమీక్షలో అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం



**జనతా న్యూస్, హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు బ్యారేజీలకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల... ఈ మూడు బ్యారేజీలను వచ్చే వర్షాకాలం నాటికి అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఇందుకు

మిగతా 2 లో



## జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

### ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

### డిప్యూటి సిఎం భట్టి విక్రామర్క వెల్లడి

02

కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.

## రేవంత్ కన్నా... కేసీఆర్ పాలనే బెటర్

### నష్టపోయిన ప్రతి రైతును ఆదుకున్న కేసీఆర్

- తెలంగాణ ఏర్పాటు కేసీఆర్ వల్లనే సాకారమయ్యింది
- జాయతీయ స్థాయిలో బిజెపి.. రాష్ట్రంలో కెసిఆర్ బెటర్
- కాంగ్రెస్ పాలన చూశాక బిఆర్ఎస్ నయమన్న భావనలో ప్రజలు
- జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటన



రేవంత్ రెడ్డి పాలన కంటే కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... నష్టపోయిన ప్రతి రైతును గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుందని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతోందని విమర్శించారు.

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

### రాజకీయాల్లో నిఖార్సయిన నేత

### జీవన్‌రెడ్డిని ప్రశంసించిన కేటీఆర్

### జగిత్యాలలో జీవన్‌తో భేటీ

# దిగొచ్చిన ఇజ్రాయెల్

### లెబనాన్‌తో చర్చలకు నెతన్యాహు ఓకే

- వీలైనంత త్వరలో జరుగుతాయని హామీ
- ప్రపంచ దేశాల ఒత్తిడికి తలొగ్గిన ఇజ్రాయెల్
- మరోవైపు కాల్పుల విరమణ ఉల్లంఘిస్తే ఖబడ్దార్ అంటూ అమెరికా మిత్రదేశాలకు ఇరాన్ హెచ్చరిక
- హోర్ముజ్లో మందుపాతరలు
- సీ ఫైన్ మ్యాప్ నువ్వు విడుదల చేసిన ఇరాన్
- ప్రత్యామ్నాయ మార్గాల గుండా వెళ్లాలని సూచన
- రోజుకు 15 నౌకలకు మాత్రమే షరతులతో అనుమతిస్తామని ప్రకటన



ఇరాన్ యుద్ధంపై శుక్రవారం ఇస్లామాబాద్లో చర్చలు జరగనున్న నేపథ్యంలో లెబనాన్పై ఇజ్రాయేల్ భీకర దాడి ప్రధానాంశంగా మారింది. కాల్పుల విరమణలో లెబనాన్ను కూడా చేర్చాలని ఇరాన్తో సహా ప్రపంచంలోని పలు దేశాలు డిమాండ్ చేశాయి. దీంతో ఇజ్రాయేల్ దిగివచ్చింది. లెబనాన్తో త్వరలో ప్రత్యక్ష చర్చలు జరుపుతామని ఇజ్రాయేల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ ప్రకటించారు.

వివరాలు 4 లో



## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

- భారీగా పోలింగ్ శాతం నమోదు
- అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతం

4

అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది.

## పొంగులేటి కాదు.. పొంగులూటీ


- బాంబులు పేలుతాయన్న బాంబులేటి అవినీతిని దాచిపెట్టేందుకు నానా తంటాలు
- క్రషర్‌లో జరిగిన అవినీతిని సిఎం స్వయంగా చెప్పారు
- నాదర్‌గుల్ భూములు ప్రభుత్వానివైతే ..హైడ్రా ఎందుకు వెళ్లలేదు
- గొల్లపల్లి రిజర్వాయర్ వ్యతిరేక రైతులకు హరీష్ సంఘీభావం

03



పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్దాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు.

## తెలంగాణలో మండుతున్న ఎండలు




### ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 10 గంటల నుంచే భానుడి భగభగలు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మరో 3 డిగ్రీలు పెరుగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది.

2

# తెలంగాణలో మండుతున్న ఎండలు

## ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్




**హైదరాబాద్,ఏప్రిల్ 9 :** తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 10 గంటల నుంచే భానుడి భగభగలు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మరో 3 డిగ్రీలు పెరుగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. గురువారం ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, మిగతా అన్ని జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఎండలు, వడగాలులతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో జనం బయటకు రావాలనే జంకుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. రెండు ఆవర్తన ద్రోణుల ప్రభావంతో వచ్చే వారంపాటు పొడి వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నది. బుధవారం రాష్ట్రంలోని 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది. దీంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్జ్ జారీ చేసినట్టు తెలిపింది. వచ్చే మూడ్రోజులు ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరుగుతాయని వెల్లడించింది. గతేడాదితో పోలిస్తే అన్ని జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివరించింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో అత్యధికంగా 41.6 డిగ్రీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో 41.5, నల్లగొండ జిల్లా నేరడుగొమ్మలో 41.5, సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులో 41.4, జనగామ జిల్లా పాలకుర్తిలో 41.2, వరంగల్ జిల్లా సంగెంలో 41.2, హైదరాబాద్‌లో 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వెల్లడించింది. ప్రజలు బయటకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

# రెచ్చిపోతున్న భూ కబ్జాదారులు

## పాఠశాల కాంపౌండ్ వాల్ కూల్చివేత దుర్మార్గం

## చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఎంపి రఘునందన్ వినతి

**సంగారెడ్డి,ఏప్రిల్9 :** కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా కబ్జాలు చేస్తున్నారని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కూడా ప్రభుత్వ భూములను కబ్జా చేశారని విమర్శించారు. వారి కబ్జాలపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు వారే కబ్జాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గురువారం పటాన్‌చెరు పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. సర్వే నంబర్ 428లో 2 ఎకరాల 18 గుంటల స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. జాతీయ రహదారుల విస్తరణ ప్రజాసంక్షేమం కోసం మాత్రమే కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని చెప్పుకొచ్చారు. కబ్జాదారులకు, జాతీయ రహదారి విస్తరణ పనులకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాల తరగతి గదులను రాత్రికి రాత్రి కూలగొట్టడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ బయటనే జాతీయ రహదారి విస్తరణ చేయాల్సి ఉండగా .. పాఠశాల తరగతి గదులను కూల్చివేయటంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ఈ విషయమై స్పందించి పాఠశాల గదులను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల కూల్చివేతలపై అధికారులు సీరియస్‌గా చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

# నగరంలో ట్రాఫిక్ చిక్కుల ముడివిప్పే ప్రయత్నం

## షేక్‌పేట నుంచి మాసాబ్ ట్యాంక్ వరకు మోడల్ కారిడార్

## బస్సులో ప్రయాణించి పరిస్థితులు అధ్యయనం చేసిన అధికారులు

**హైదరాబాద్,ఏప్రిల్9 :** భాగ్యనగరంలోని కీలకమైన షేక్‌పేట్ ఫ్లై ఓవర్ నుంచి మాసాబ్ ట్యాంక్ వరకు ట్రాఫిక్ కష్టాలను తీర్చి, ఈ మార్గాన్ని 'మోడల్ కారిడార్'గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా గురువారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. అధికారులందరూ కలిసి ఒకే బస్సులో ప్రయాణిస్తూ.. మార్గమధ్యలో ఉన్న బాటిల్ నెక్‌లు , నీరు నిలిచే ప్రాంతాలు, ఆక్రమణలను స్వయంగా పరిశీలించి తక్షణ పరిష్కార మార్గాలను సూచించారు. ఎస్‌డిఐ హాస్పిటల్ వద్ద, బృందావన్ కాలనీ రోడ్ నంబర్-1 వద్ద కొత్తగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని నిర్ణయించారు. షేక్‌పేట్ నాలా వద్ద పెలికాన్ సిగ్నల్, జీబ్రా క్రాసింగ్‌లను ఏర్పాటు చేయనున్నారు. నానల్ నగర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు వీలుగా అక్కడ ఉన్న రోటరీ వెడల్పును తగ్గించి, రహదారిని విస్తరించాలని అధికారులను ఆదేశించారు. రేతిబౌలి నుంచి నానల్ నగర్ వరకు ఉన్న సెంట్రల్ మీడియన్‌ను, అడ్డంగా ఉన్న చెట్లను తొలగించి రోడ్డును వెడల్పు చేయనున్నారు. ఎన్ఎండీసీ, డెల్ స్టోర్ ప్రాంతాల్లో మాస్టర్ ప్లాన్ ప్రకారం భూసేకరణ చేపట్టి రహదారి విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. రహదారి మధ్యలో ఉన్న రామాలయం ఆర్చ్, బొడ్రాయి, అలాగే షేక్‌పేట్ నాలా సమీపంలోని సమాధులను తొలగించి వాహనాల రాకపోకలకు మార్గం సుగమం చేయాలని కమిషనర్లు ఆదేశించారు. మాసాబ్ ట్యాంక్ ఫ్లై ఓవర్ వద్ద ఎత్తు పరిమితి బారియర్లు, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయనున్నారు. మెహదీపట్నం వైపు ఉన్న ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించి, పోచమ్మ బస్తీ నుంచి రోడ్ నంబర్ 12కు నేరుగా వెళ్లేలా స్లిప్ రోడ్డును అభివృద్ధి చేయనున్నారు. ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా తక్షణమే చేయదగ్గ పనులు, దీర్ఘకాలిక పనులను గుర్తించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. నగరంలోని ట్రాఫిక్ పనుల నిమిత్తం ప్రతి జోన్‌కు రూ. 20 కోట్ల చొప్పున మొత్తం రూ. 120 కోట్లు కేటాయిస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ వెల్లడించారు. కేబీఆర్ పార్క్ వద్ద పెండింగ్‌లో ఉన్న పనులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.జోయల్ డెవిస్ , జి ముకుంద రెడ్డి , ప్రియాంక ఆలా, కాజల్ , కె. శ్రీనివాస్, ఎస్.రత్నాకర్, వేణుగోపాల్ రెడ్డి, డి. ధనలక్ష్మి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్‌పై అఘాయిత్యం

## చెట్టుకు కట్టేసిన కొట్టిన ఐదుగురి అరెస్ట్

సంగారెడ్డి,ఏప్రిల్ 9 : సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం రాసోల్ గ్రామంలో అమానుష ఘటన చోటుచేసుకుంది. అంగన్‌వాడీ టీచర్ వసంత కుమారిని ఈడ్చుకెళ్లి చెట్టుకు కట్టేసి కొట్టారు గ్రామస్తులు. జుట్టు కత్తిరించి గాడిదాపై ఊరేగిస్తామని బెదిరింపులకు పాల్పడ్డారు. వద్దని ప్రాధేయపడ్డా కూడా కనికరించకుండా గ్రామస్తులు దారుణంగా వ్యవహరించారు. గంటకు పైగా అంగన్ వాడీ టీచర్ ను చిత్రహింసలకు గురిచేసినట్లు తెలిపారు. దీనికి గల కారణం ఏంటంటే.. అంగన్ వాడీ టీచర్ భర్త ఇన్సూరెన్స్ డబ్బులను గ్రామస్థుల నుంచి వసూలు చేసి తిరిగి ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు. భర్తపై ఉన్న కోపంతో సంబంధం లేని మహిళపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు గ్రామస్తులు. ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# కాళేశ్వరంపై కదలిక

మొదటి పేజీ తరువాయి

సంబంధించి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో గురువారం రాత్రి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిధుల విషయంలో ఏమాత్రం ఆలోచించాల్సిన అవసరం లేదని చెప్పారు. అయితే, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ.. ఎక్కడా లోపాలు, లోటుపాట్లు తలెత్తకుండా అన్ని కోణాల్లో ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఈ పనులకు సంబంధించి ఇంజనీరింగ్ నిపుణులంతా సమన్వయంతో పనిచేయాలని, అవసరమైతే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలతో పాటు ఇరత రాష్ట్రాల నుంచి సహకారం తీసుకోవాలని సీఎం రేవంత్ సూచించారు. కేంద్ర జల వనరుల మంత్రిత్వ శాఖ ఆధీనంలో పనిచేస్తున్న స్వయం ప్రతిపత్తి గల సంస్థ నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) సూచనల మేరకు పనులను పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఉన్నతాధికారులతో స్పష్టం చేశారు. వీలైనంత త్వరగా ఈ పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. మరమ్మత్తుల కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందించి నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కాళేశ్వరం కింద నిర్మించిన ఆ మూడు బ్యారేజీలకు ఏఏ మరమ్మతులు చేపట్టాలో స్పష్టమైన సమాచారంతో తనకు రిపోర్టు అందజేయాలన్నారు. ఇందుకు సంబంధించిన ఏజెన్సీలన్నింటినీ అప్రమత్తం చేసి పనుల్లో వేగం పెంచాలని సీఎం సూచించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు, నమూనాల సేకరణ ను వర్షాకాలం



ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖ, సీడబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, డిజైన్ కన్స ల్టేషన్స్ టీమ్ ఏర్పాటు చేయా లని సూచించారు. ప్రతి పనిలో సెంట్రల్ వాటర్ కమిషన్ సభ్యులు ఉండేలా చూడాలన్నారు. మేడిగడ్డ లో కుంగిపోయిన పిల్లరే కాకుండా మొత్తం 1.6 కిలోమీటర్ల బ్యారేజ్ని అధ్యయనం చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ఇంజనీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. మేడిగడ్డ దగ్గర 500 బోరు బావులు తవ్వాల్సి ఉందని, ఇందుకోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు. ఇందుకు కావాల్సిన యంత్రాలను సమకూర్చుకోవాలని సూచించారు. వీలైనంత త్వరగా ఈ పని పూర్తి చేయాలని ఆదేశించారు. మరమ్మతులకు సంబంధించి డిజైన్ లు సిద్ధం చేయాలని సూచించా రు. డిసెంబరు వరకు చేయాల్సిన పనులపైన పూర్తి షెడ్యూల్ సిద్ధం చేయాలన్నారు. పనులలో జాప్యం జరగడానికి వీలు లేదన్న ముఖ్య మంత్రి నిధుల విషయంలో ఇబ్బంది కల్గనివ్వమని స్పష్టం చేశారు. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపు ఏర్పాటు చేయా లని సూచించారు. పనులు ప్రారంభం అయ్యాక తాను స్వయంగా వచ్చి పరిశీలి స్తానని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇరిగేషన్ సెక్రటరీ శ్రీధర్, సీఎం కార్యదర్శి మానిక్ రాజ్, ఇంజ నీరింగ్ అధికారులు, సాగునీటి రంగ నిపుణులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

## డిప్యూటి సిఎం భట్టి విక్రామర్క వెల్లడి

**ఖమ్మం,ఏప్రిల్9 :** కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్దంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని



తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిర నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# మక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

## కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్న సీతక్క

**మహబూబాబాద్,ఏప్రిల్9 :** జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు గార్ల మండలం సీతంపేటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు దోపిడీకి గురవుతున్నారని విమర్శలు వచ్చాయి. ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో కొనుగోలు కేంద్రాలపై ఫోకస్ పెట్టారు. ఈ మేరకు మంత్రి సీతక్క రంగంలోకి దిగారు. గురువారం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేటలో సీతక్క పర్యటించారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడారు. వారి కోరిక మేరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మొక్కజొన్నలు ప్రైవేట్ దళారీలకు విక్రయించి మోసపోవద్దని ఈ సందర్భంగా రైతులకు మంత్రి సీతక్క వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు రూ.2,400 గిట్టుబాటు ధర కల్పించిందని తెలిపారు. మొక్కజొన్న రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క కోరారు. ఒక్క ఎకరాకు 25 క్వింటాలు మాత్రమే కొనుగోలు కాకుండా 50 క్వింటాలు పండించినా ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చారు. రైతులు ఇబ్బంది పడకుండా పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు.



# ఇంటర్ ఫలితాల ప్రకటనపై దుష్ప్రచారాలు

## వదంతులు నమ్మవద్దన్న తెలంగాణ ఇంటర్ బోర్డు

హైదరాబాద్,ఏప్రిల్ 9 : తెలంగాణ ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని సోషల్ మీడియాలో తెగ వార్తలు వస్తున్నాయి. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు. తాజాగా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ప్రచారాన్ని తెలంగాణ విద్యాశాఖ ఖండించింది. ఈ ప్రచారం అసత్యం, అందులో ఎలాంటి వాస్తవం లేదని తెలిపింది. ఇంటర్ ఫలితాలు ప్రకటన నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే విడుదలవుతాయని విద్యాశాఖ స్పష్టం చేసింది. గతంలో ఇంటర్ ఫలితాలు ఏప్రిల్ మొదటి వారంలో రిలీజ్ కాలేదన్న విషయం గుర్తు చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ 'ఫ్యాక్ట్‌చెక్' విభాగం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ పెట్టింది. గతంలో ఇంటర్ ఫలితాలు విడుదలైన తేదీలు.. 2014 మే 3, 2015 - ఏప్రిల్ 22, 2016 - ఏప్రిల్ 22, 2017 - ఏప్రిల్ 16, 2018 - ఏప్రిల్ 13, 2019 -ఏప్రిల్ 18, 2020 - జూన్ 18 (కోవిడ్ కారణంగా అందరినీ పాస్ చేయటం జరిగింది), 2021-జూన్ 28 (కోవిడ్ కారణంగా అందరినీ పాస్ చేయటం జరిగింది), 2022 - జూన్ 28, 2023 - మే 9, 2024 - ఏప్రిల్ 24, 2025 -ఏప్రిల్ 22 ప్రకటించారు' అని పోస్ట్ చేశారు. ఇక జవాబు పత్రాల మూల్యాంకనం, ఇతర అంశాలను బట్టి ఫలితాల విడుదల అయ్యే తేదీలు ప్రతి ఏటా మారుతుంటాయి. అదే విధంగా, ఈ సంవత్సరం కూడా కొనసాగుతుంది. మూల్యాంకన సమయాన్ని బట్టి, ఫలితాల విడుదల ప్రకటన చేస్తారు. ఇంటర్మీడియట్ ఫలితాల విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా విద్యాశాఖ ఇచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని కోరుతున్నాము. సామాజిక మాధ్యమాలలో ప్రచారమయ్యే తప్పుడు వార్తలను నమ్మ వద్దని తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ పేర్కొంది.

# రేవంత్ కన్నా... కేసీఆర్ పాలనే బెటర్

**నష్టపోయిన ప్రతి రైతును ఆదుకున్న కేసీఆర్**

**తెలంగాణ ఏర్పాటు కేసీఆర్ వల్లనే సాకారమయ్యింది**

**జాయతీయ స్థాయిలో బిజెపి..రాష్ట్రంలో కెసిఆర్ బెటర్**

**కాంగ్రెస్ పాలన చూశాక బిఆర్ఎస్ నయమన్న భావనలో ప్రజలు**

**మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటన**



**జగిత్యాల,ఏప్రిల్9 :** రేవంత్ రెడ్డి పాలన కంటే కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... నష్టపోయిన ప్రతి రైతును గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుందని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతోం దని విమర్శించారు. ఉద్యోగులు, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజలు ఆశించిన పాలన రాలేదని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్ పాలన చూసిన తర్వాత కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. జాతీయ స్థాయిలో బీజేపీ బెటర్ అని.. రాష్ట్ర స్థాయిలో కేసీఆర్ మెరుగైన నాయకుడని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేసీఆర్ వల్లే సాధ్యమైందని గుర్తు చేశారు. జీవన్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇదిలావుంటే 13న జగిత్యాలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందని సమాచారం. కేటీఆర్ జగిత్యాలలో జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి పార్టీలోకి అధికారికంగా ఆహ్వానించనున్నారు. జీవన్ రెడ్డి గతంలో కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడిగా, మంత్రిగా పని చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ నుంచి జగిత్యాలకు బయల్దేరారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో కలవనున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలకున్నాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి రానున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది. కాగా, కేటీఆర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కీలక నాయకులు సైతం జీవన్‌రెడ్డి ఇంటికి రానున్నారు. రాష్ట్ర రాజకీయాలపై చర్చించిన అనంతరం ఆయనను పార్టీలోకి లాంఛనంగా కేటీఆర్ ఆహ్వానించనున్నారు. 1984లో కాంగ్రెస్ పార్టీలో చేరిన జీవన్‌రెడ్డి నలభై మూడేండ్లుగా ఉత్తర తెలంగాణలోనే కీలకమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జీవన్‌రెడ్డి మూడుసార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2014లో తెలంగాణ అవతరించిన తర్వాత ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏకైక ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైన జీవన్‌రెడ్డి 2019లో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచి శాసన మండలిలో ఏకైక కాంగ్రెస్ సభ్యుడిగా కొనసాగారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో చేర్చుకోవడంతో జీవన్‌రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. జీవన్‌రెడ్డి వర్గానికి ప్రాధాన్యత తగ్గిపోవడం, నామినేటెడ్ పదవుల కోసం ప్రతిపాదించిన వారికి పదవులను ఇవ్వకుండా ఎమ్మెల్యే సూచించిన వ్యక్తులకు ఇవ్వడం, ప్రధాన అనుచరుల్లో ఒకరు దారుణహత్యకు గురికావడంతో జీవన్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల, రాయికల్ పట్టణాల్లో జీవన్‌రెడ్డి వర్గానికి చెందిన వారిని కాంగ్రెస్ పక్కన పెట్టడంతో తీవ్ర ఆవేదనకు లోనైన జీవన్‌రెడ్డి గత నెల 25న కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు.

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

**జీవన్‌రెడ్డిని ప్రశంసించిన కేటీఆర్**

**జగిత్యాలలో జీవన్‌తో భేటీ**

**జగిత్యాల,ఏప్రిల్9 :** ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్దాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పుడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులు.. కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరపున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా.. బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్టాంటిదంటే.. కేసీఆర్ రూ.70 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు.. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది.

# పొంగులేటి కాదు.. పొంగులూటీ



**బాంబులు పేలుతాయన్న బాంబులేటి**

**అవినీతిని దాచిపెట్టేందుకు నానా తంటాలు**

**క్రషర్‌లో జరిగిన అవినీతిని సిఎం స్వయంగా చెప్పారు**

**నాదర్‌గుల్ భూములు ప్రభుత్వానివైతే ..హైడ్రా ఎందుకు వెళ్లలేదు**

**గొల్లపల్లి రిజర్వాయర్ వ్యతిరేక రైతులకు హరీష్ సంఘీభావం**

**వనపర్తి,ఏప్రిల్9 :** పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్దాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటిందని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు.. ఇదంతా మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకోక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు. ఇవి ప్రభుత్వ భూములు అయితే ఆక్రమణదారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అడిగారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రా పంపించి, కాంపౌండ్ వాల్ కూలగొట్టి, ఆక్రమణలను కూల్చి రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మా మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని మా అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో సీఎం చెప్పారు. అనుమతులు లేకుండా నడుపుతున్నారని రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారు. అంటే సీఎం చెప్పింది తప్పా.. మంత్రి పొంగులేటి చెప్పింది తప్పా.. అదేంటో తెలియాలన్నారు. నాలుగు శాఖల అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చారు. నీ కంపెనీకి మైన్ లేదని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు. సీఎం తప్పు చెప్పారని మంత్రి పొంగులేటి ఎందుకు చెప్పలేదు. నువ్వు పొంగులేటి కాదు.. పొంగులూటీ అని దుయ్యబట్టారు. రెండున్నరేళ్లుగా ఎందుకు భూమిని స్వాధీనం చేసుకోలేదు. ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకోకుండా హైడ్రా ఏం చేస్తుంది. పేదల ఇళ్లపైకేనా హైడ్రా వెళ్తుందని హరీశ్ రావు ప్రశ్నించారు.

# జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

**గతంలో కెసిఆర్ పాలనను విమర్శించింది మరిస్తే ఎలా**

**పొంగులేటిపై ఆరోపణలు కాదు..దమ్ముంటే చర్చకు రావాలి**

**మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్,ఏప్రిల్9 :** మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ జీవన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# ఆరు గ్యారెంటీలకు దిక్కేది

**రైతుల...అంగన్‌వాడీల సమస్యలు పట్టవా**

**మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్**

**హన్మకొండ,ఏప్రిల్9 :** రైతుల ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యలను విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు అని నమ్మించి.. ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా ప్రభుత్వం నెరవేర్చలేదని తెలిపారు. కేసీఆర్ పాలనలో వ్యయసాయం పండగలా ఉండేదని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని వేళల్లో రైతులకు అండగా ఉండేదని తెలిపారు. కేసీఆర్ పాలనలో విద్యుత్ రంగాన్ని అభివృద్ధి చేసి వ్యవయానికి 24 గంటల కరెంట్ ఇచ్చామని దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలుచేయలేదని విమర్శించారు. అంగన్‌వాడీలు రోజూ రో÷–డడెక్కి పోరాడుతున్నారని తెలిపారు. ఆశావర్కర్లది కూడా అదే పరిస్థితి అని అన్నారు. అంగన్‌వాడీల సమస్యలను తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నెరవేర్చారని తెలిపారు. రూ.4వేలు ఉన్న జీతాన్ని రూ.7వేలకు పెంచారని గుర్తుచేశారు. మళ్లీ జీతం సరిపోవడం లేదంటే రూ.10,500కు పెంచారని అన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వానిది, తెలంగాణ ఉద్యోగులది పేగుబంధంలా ఉండేదని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులకు జీతాలు పెంచామని తెలిపారు. నిరసనలు తెలపక ముందే వారి సమస్యలు పరిష్కరించామని పేర్కొన్నారు.

# గోదావరి పుష్కరాల్లో విస్తృత సదుపాయాలు

**పుష్కరాల ఏర్పాట్లపై సి.ఎస్ సమీక్ష**

**హైదాబాద్,ఏప్రిల్ 9 :** రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, నిజామాబాద్ కందకుర్తి నుండి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తగు సూచనలు చేశారని, వారి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి, గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. పుష్కర ఏర్పాట్లపై చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే నియమించిన ఈ.ఎన్.సి.లు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పుష్కర పనులను పరిశీలించాలని సూచించారు.

# వరి కొనుగోలు మరో 2 నెలలు పెంచాలి

**కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ**

**హైదరాబాద్,ఏప్రిల్ 9 :** వరి కొనుగోలు సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాసారు. ఈ సీజన్‌లో మరో రెండు నెలల గడవు పెంచాలని కోరారు. రబి 2024–25కు 5 లక్ష మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ టార్గెట్ పెట్టాలని..ఎఫ్‌సీఐ రా రైస్ టార్గెట్ తగ్గించాలని సూచించారు మంత్రి ఉత్తమ్. 8.45 లక్ష మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ ఇంకా పెండింగ్ ఉందని.. ఇప్పటికే గడువు ముగిసిన క్రమంలో మరో 60 రోజులు గడువు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఐదు శాతం బ్రోకెన్స్‌తో బాయిల్డ్ రైస్ సరఫరాకు మిల్లర్ల అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. 2025–26కు బాయిల్డ్ రైస్ టార్గెట్ 20 నుంచి 40 ఒఓ÷ులకు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ఉత్పత్తికి సరిపడా టార్గెట్లు లేవని రాష్ట్రం ఆందోళనలో ఉందని అన్నారు. కేంద్రం టార్గెట్లు తగ్గించడంతో నిల్వలు పెరుగుతున్నాయని.. రైతులకు భరోసా కల్పించేందుకు నిరంతర కొనుగోలు అవసరం ఉందని.. అదనపు ప్యాడీతో రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు.మరో 2 నెలల గడువు పెంచాలని కోరారు.

# దృష్టి లోపం ఉన్న వారికి ప్రత్యేక పాఠశాల

**ఖమ్మం,ఏప్రిల్ 9 :** ఖమ్మం జిల్లాలో దృష్టి లోపం గల విద్యార్థుల కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేశారు. ఖమ్మం జిల్లా ప్రజల వినతులు, ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తుల మేరకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక –ప్రజా పాలన లో భాగంగా ముందుకు వచ్చారు. ఖమ్మం నగర నడిబొడ్డున గల నిజాంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రత్యేక అవసరాలున్న, దృష్టిలోపం విద్యార్థుల కోసం ప్రత్యేక పాఠశాలగా సర్వాంగ సుందరంగా, అత్యాధునిక వసతులతో ప్రత్యేక పాఠశాలగా తీర్చి దిద్ది, అందుబాటులోనికి తీసుకొనిరావడం జరిగినది. అంధ విద్యార్థులు సమాజంలో సమాన అవకాశాలు పొందాలి, వైకల్యం వారి చదువుకు అడ్డంకి కాకూడదు, అనే లక్ష్యంతో ఈ పాఠశాల స్థాపించబడిందని పేర్కొన్నారు.



# బెంగాల్‌కు ఆరు గ్యారెంటీలు

**భయానక వాతావరణాన్ని తొలగిస్తాం**

**ప్రజలకు జవాబుదారీగా పరిపాలన**

**ప్రతి కుంభకోణం, ప్రతి అత్యాచారంపై విచారణ**

**అవినీతి చేస్తే ఎంతటి వారైనా జైలుకే**

**చొరబాటుదారులను దేశం నుండి వెలి**

**7వ వేతన సంఘం తక్షణమే అమలు : ప్రధాని మోడీ హామీ**

**హల్దియా:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పశ్చిమ బెంగాల్ ప్రజల కోసం గురువారం ఆరు హామీలను ఆవిష్కరిం చారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే 7వ వేతన సంఘాన్ని తక్షణమే అమలు చేస్తామని, అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గురువారం హల్దియాలో జరిగిన ఒక బహిరంగ సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆరు హామీల ద్వారా పశ్చిమ బెంగాల్లో లో జవాబుదారీతనం, ప్రజలకు పూర్తిగా బాధ్యత వహించే పరిపాలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్కు నేను ఆరు హామీలు ఇస్తున్నాను. 1. మోదీ మొదటి హామీ: బీజేపీ ప్రభుత్వం ఈ భయానక వాతావరణాన్ని తొలగించి, దాని స్థానంలో విశ్వాసాన్ని నెలకొల్పుతుంది. చట్టబద్ధమైన పాలనపై ప్రజల్లో నమ్మకం కలిగిస్తుంది. 2. మోడీ రెండవ హామీ: బీజేపీ ప్రభుత్వ హయాంలో పరిపాలనా యంత్రాంగం ప్రజలకు జవాబుదారీగా, అంటే పూర్తి బాధ్యత వహించేలా పని చేస్తుంది. 3. మోడీ మూడవ హామీ: ప్రతి కుంభకోణానికి, ప్రతి అవినీతి చర్యకు, మన ఆడబిడ్డల పట్ల జరిగిన ప్రతి అన్యాయానాకి, ప్రతి అత్యాచార ఘటనకు సంబంధించిన ఫైళ్లను తిరిగి తెరిచి విచారణ జరుపుతాం అని ప్రధానమంత్రి అననారు. 4. మోడీ నాలుగవ హామీ: టీఎంసీ పాలనలో అవినీతికి పాల్పడిన వారెవరైనా సరే, వారిస్థానం జైల్లోనే ఉంటుంది. మంత్రి అయినా, వాచ్మెన్ అయినా, చట్టం అందరినీజవాబుదారీగా చేస్తుంది. టీఎంసీ గూండాలు ఎవరూ కూడా ఇకపై చట్టం నుండి తప్పించు కోలేరు. 5. మోడీ ఐదవ హామీ: శరణార్థులకు రాజ్యాంగం కల్పించిన ప్రతి హక్కు కాపాడబడుతుంది. విశేష అధికారం కల్పించబడుతుంది. అయితే చొరబాటుదారు లను మాత్రం దేశం నుండి వెలివేస్తాం. వారిని భారతదేశం లో నివసించడానికి అనుమతించం. 6. మోడీ ఆరవ హామీఫ ఇక్కడ బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే 7వ వేతన సంఘాని సంఘాన్ని అమలు చేస్తాము అని మోడీ హామీ ఇచ్చారు. కేంద్రం లోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ అధికారంలో ఉండే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఆవశ్యకతను ప్రధాని మోడీ నొక్కిచెప్పారు. దీనివల్ల అభివృద్ధిని వేగవంతం చేయడానికి, మత్స్య పరిశ్రమ, సముద్ర ఆహార ఉత్పత్తుల వంటి రంగాలలో పశ్చిమ బెంగాల్ను స్వయం సమృద్ధిగా మార్చడానికి సహాయపడు తుందని అన్నారు. ప్రధానమంత్రి పట్ల ద్వేషం పెంచుకో వడం వల్ల బెంగాల్కు ప్రయోజనం లేదు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి కలిసి పనిచేసినప్పుడే ప్రజలకు అత్యధిక ప్రయోజనం చేకూరుతుంది. అందుకే బెంగాలు డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అత్యంత అవసరం అని ఆయన పేర్కొన్నారు. మత్స్య రంగం కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వం మత్స్య రంగానికి ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిందని అన్నారు. మత్స్యకారులసంక్షేమం కోసం రికార్డు స్థాయిలో బడ్జెట్ను కేటాయించిందని అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పథకం ద్వారా, రూ. 5 లక్షల వరు బీమా రక్షణ ద్వారా లక్షలాది మంది మత్స్యకారులు లబ్ధిపొందారని ఆయన పేర్కొన్నారు. అసన్సోల్లో జరిగిన మరో బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మాఫియా పాలన నుండి విముక్తి చేయగల సత్తా బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వానికి మాత్రమే ఉందని ఉద్ఘాటించారు. టీఎంసీ - ప్రభుత్వాన్ని నిర్ణయంగా పేర్కొన్నారు.

# దీదీ ఆస్తులు అంతంత మాత్రమే

**చిర,చరాస్థులు కూడా లేవు.. సొంత ఇల్లు అంతకన్నా లేదు**

**బ్యాకులో కేవలం రూ.12.4లక్షల నగదు నిల్వ**



**కోల్‌కతా,ఏప్రిల్ 9 :** మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ ముఖ్యమంత్రిగా దాదాపు పదిహేనేళ్లుగా కొనసాగుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఆమెను అందరూ 'దీదీ' అని పిలుస్తారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్నప్పటికీ, ఆమె గడుపుతున్న నిరాడంబర జీవితం నేటి తరం రాజకీయ నాయకులకు ఒక ఆదర్శంగా నిలుస్తోందని అంటున్నారు. ఇప్పటికీ తన పేరిట ఒక సొంత ఇల్లు, భూమి లేవని ఆమె వెల్లడించడం మరోసారి చర్చనీయాంశంగా మారింది. త్వరలో జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భవానీ పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మమత బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసే సమయంలో కూడా ఆమె ఎప్పటిలాగే తన ట్రేడ్‌మార్క్ కాటన్ చీర, హవాయి చెప్పులతో ఎంతో సాదాసీదాగా కనిపించడం అందరినీ ఆకట్టుకుంది.మమతా బెనర్జీ అఫిడవిట్‌లో సమర్పించిన ఆస్తుల వివరాలు ఇలా ఉన్నాయి. ఇండియన్ బ్యాంక్‌లో దీదీ పర్సనల్ ఖాతాలో సుమారు రూ.12.4లక్షలు ఉన్నాయి. ఎన్నికల ఖర్చుల కోసం అదే బ్యాంక్‌లో ఉన్న మరో ఖాతాలో రూ.40,000 ఉన్నాయి. అంటే మొత్తం బ్యాంకు నిల్వలు సుమారు రూ.13 లక్షలు. చేతిలో రూ.75,000 నగదు ఉన్నట్లు మమతా బెనర్జీ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. దీదీ వద్ద కేవలం 9.75గ్రాముల బంగారు ఆభరణాలు మాత్రమే ఉన్నాయి. 2021లో దాని విలువ రూ.88,887 ఉండగా, ప్రస్తుతం బంగారం రేటు పెరగడంతో రూ.1.75లక్షలకు పెరిగింది. మమత బెనర్జీకి సొంత ఇల్లు లేదు. ఎక్కడ వ్యవసాయ భూమి కానీ, నివాస స్థలాలు కానీ లేవని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కనీసం వ్యక్తిగత వాహనం కూడా లేదని ఆమె తన అఫిడవిట్‌లో తెలిపారు. గత ఐదేళ్లలో మమత బెనర్జీ ఆస్తులు తగ్గడం గమనార్హం. కాగా, 2021లో ఆమె చరాస్తులు విలువ రూ.16.72లక్షలుగా అఫిడవిట్‌లో పేర్కొన్నారు. 4.2025-26 ఆర్థిక సంవత్సరంలో దీదీకి రూ.40,600 టీడీఎస్ రిఫండ్ వచ్చినట్లు తన అఫిడవిట్‌లో తెలిపారు. ఇక రాయల్టీలు, బ్యాంక్ వడ్డీలు తన ప్రాథమిక ఆదాయ వనరుగా అఫిడవిట్‌లో పేర్కొన్నారు. నామినేషన్ పత్రాల్లో కాళీఘాట్‌లోని 30 డి హరీశ్ చటర్జీ వీధిని తన చిరునామాగా పేర్కొన్నారు మమతా బెనర్జీ. అయితే, ఆ ఇల్లు ఆమె పేరిట రిజిస్ట్రార్ మాత్రం కాలేదు. ఇప్పటి వరకు తనకంటూ ఒక సొంత ఇల్లు లేదని ఆమె అఫిడవిట్‌లో పేర్కొనడం గమనార్హం.

# దిగొచ్చిన ఇజ్రాయెల్

**లెబనాన్ తో చర్చలకు నెతన్యాహు ఓకే**

**వీలైనంత త్వరలో జరుగుతాయని హామీ**

**ప్రపంచ దేశాల ఒత్తిడికి తలొగ్గిన ఇజ్రాయెల్**

**మరోవైపు కాల్పుల విరమణ ఉల్లంఘిస్తే ఖబడ్దార్ అంటూ అమెరికా మిత్రదేశాలకు ఇరాన్ హెచ్చరిక**

**హోర్ముజ్లో మందుపాతరలు**

**సీ మైన్ మ్యాప్ నువ్వు విడుదల చేసిన ఇరాన్**

**ప్రత్యామ్నాయ మార్గాల గుండా వెళ్లాలని సూచన**

**రోజుకు 15 నౌకలకు మాత్రమే షరతులతో అనుమతిస్తామని ప్రకటన**



**వాషింగ్టన్ :** ఇరాన్ యుద్ధంపై శుక్రవారం ఇస్లామాబాద్లో చర్చలు జరగనున్న నేపథ్యంలో లెబనాన్పై ఇజ్రాయేల్ భీకర దాడి ప్రధానంశంగా మారింది. కాల్పుల విరమ-ణలో లెబనాన్ను కూడా చేర్చాలని ఇరాన్తో సహా ప్రపంచంలోని పలు దేశాలు డిమాండ్ చేశాయి. దీంతో ఇజ్రాయేల్ దిగివచ్చింది. లెబనాన్తో త్వరలో ప్రత్యక్ష చర్చలు జరుపుతామని ఇజ్రాయేల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ ప్రకటించారు. దీంతో ఇరాన్-అమెరికా చర్చలకు మార్గం సుగమమైంది. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న ఒత్తిడుల నేపథ్యంలో ఇజ్రాయేల్ ప్రధాన మంత్రి నెతన్యాహూ లెబనాన్తో చర్చలకు అంగీకరించారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ లెబనాన్తో ప్రత్యక్ష చర్చలకు వీలైనంత త్వరగా జరపాలని తాను ఆదేశించినట్లు తెలిపారు. ఇరాన్, అమెరికాల మధ్య కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం పెను ప్రమాదంలో పడటంతో బెంజిమన్ నెతన్యాహూ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇజ్రాయేల్తో ప్రత్యక్షచర్చలు జరపాలని లెబనాన్ పదేపదే చేస్తున్న అభ్యర్థనల దృష్ట్యా, వీలైనంత త్వరగా లెబనాన్తో ప్రత్యక్షచర్చలు ప్రారంభించాలని నేను నిన్న క్యాబినెట్ను ఆదేశించాను అని ప్రధానమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. హిజ్బుల్లాను ఆయుధాలు వీడేలా చేయడం, ఇజ్రాయేల్ లెబనాన్ల మధ్య శాంతి సంబంధాలను నెలకొల్పడంపై చర్చలు దృష్టిసారిస్తాయని తెలిపింది. బీరూట్ నుండి సైన్యాలను ఉపసంహరించాలన్న లెబనాన్ ప్రధాని పిలుపును ఇజ్రాయేల్ గౌరవిస్తుందని పేర్కొన్నారు.

## మా వేళ్లు ఇంకా ట్రిగ్గర్ మీదే ఉన్నాయి: ఇరాన్

పశ్చిమాసియాలో ఉద్రికత్తలు తగ్గించడానికి రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, లెబనాన్పై ఇజ్రాయేల్ తిరిగి దాడులు చేయడంపై ఇరాన్ అధ్యక్షుడు మసూద్ చర్యలు ఒప్పందాన్ని ఉల్లంఘించడమే కాకుండా, ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని అన్నారు. ఎక్స్లో ఆయన ఈ మేరకు పోస్ట్ చేశారు. ఇటువంటి చర్యలు ఇజ్రాయేల్పై తీవ్ర చర్యలు తీసుకునేలా ఇరాన్ను ప్రేరేపిస్తాయని కూడా ఆయన హెచ్చరించారు.

## ప్రపంచ దేశాల ఖండన

లెబనాన్పై ఇజ్రాయేల్ దాడిని ప్రపంచంలోని అనేక దేశాలు ఖండించాయి. ఇజ్రాయేల్ లెబనాన్పై చేస్తున్న దాడి తీవ్ర నష్టం కలిగిస్తుందని ఇది అమెరికా - ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని అస్థిరపరిచే ప్రమాదం ఉందని బ్రిటీష్ విదేశాంగ వినాశకరమైన దాడులను, జరిపిన విధ్వంసాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీ (ఐసీఆర్ సీ) తెలిపింది. లెబనాన్ సార్వభౌమాధికారాన్ని, భద్రతను ఉల్లంఘించకూడదని చైనా పేర్కొంది. లెబనాన్పై ఇజ్రాయేల్ దాడులు అమెరికా - ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని విచ్ఛిన్నం చేసే ప్రమాదం ఉందని ఐరోపా యూనియన్ హెచ్చరించింది. కాల్పుల విరమణ ఒప్పందం పరిధిలోకి లెబనాన్ కూడా రావాలని ఈయూ నొక్కిచెప్పింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇజ్రాయేల్ దాడులను తీవ్రంగా ఖండించారు. ఆయన లెబనాన్ ప్రధాన మంత్రి నవాఫ్ సలాంతో ఫోన్లో మాట్లాడారు. ఈ దాడులు ఇప్పుడే కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు ప్రత్యక్ష ముప్పు కలిగిస్తున్నాయి. లెబనాన్కు పూర్తిగా వర్తించాలని మాక్రాన్ కోరారు. ఇటలీ విదేశాంగ మంత్రి ఆంటోనియో తజానీ లెబనాన్పై దాడులను రెండవ గాజాగా పేర్కొన్నారు. రోమ్లోని ఇజ్రాయేల్ రాయబారిని పిలిపించి మాట్లాడారు. హిజ్బుల్లాకు వ్యతిరేకంగా అవసరమైన ఆత్మ రక్షణకు మాత్రమే పరిమితం కావాలని, అంతకు మించివెళ్లవద్దని ఇజ్రాయేల్ను కోరుతున్నట్లు జర్మనీ విదేశాంగ మంత్రి జోహన్ వాడేఫు అన్నారు. స్పానిష్ ప్రధానమంత్రి పెడ్రో సాంచెజ్ ఇజ్రాయేల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతనాహ్యూను నేరుగా విమర్శిస్తూ, మానవ జీవితం పట్ల ఆయనకు ఉన్న ధిక్కారం సహించరాదని అన్నారు.

## ఇజ్రాయేల్ దాడుల్లో హిజ్బుల్లా అధిపతి కార్యదర్శిమృతి

బీరూట్: ఇజ్రాయేల్ బుధవారం లెబనాన్ రాజధాని బీరూట్లో ని జనావాసాలపై జరిపిన భీకర దాడుల్లో మ-రణించిన వారి సంఖ్య 254కు పెరిగింది. వీరిలో ముగ్గురు జర్నలిస్టులు కూడా ఉన్నారు. 1,165 మందికి పైగా గాయపడ్డారు. దీనితో లెబనాన్ గురువారం సంతాప దినంగా ప్రకటించింది. మరో వైపు ఈ దాడుల్లో హిజ్బుల్లా అధిపతి నయీమ్ ఖాసెమ్కు అత్యంత సన్నిహితుడు, ఆయన వ్యక్తిగత కార్యదర్శి, సొంత మేనల్లుడైన అలీ యూసుఫ్ హర్షీని హతమార్చినట్లు ఇజ్రాయేల్ గురువారం ప్రకటించింది. హర్షీ ఖాసెమ్కు అత్యంత సన్నిహితుడు, ఆయన కార్యాలయాన్ని నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారు అని పేర్కొంది. మరోవైపు ఇజ్రాయేల్పై లెబనాన్ రాకెట్లను ప్రయోగించింది. ఇజ్రాయేల్ దాడులకు ప్రతిస్పందించే హక్కు తమకు ఉందని హిజ్బుల్లా పేర్కొంది.

## హోర్ముజ్లో మందుపాతరలు

ఒకవైపు రెండు వారాల కాల్పుల విరమణ, మరో వైపు శుక్రవారం అమెరికా, ఇరాన్ల మధ్య చర్చలకు పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్ లో ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో గురువారం ఇరాన్ హోర్మూజ్ జలసంధిలో అమర్చినట్లు చెబుతున్న సముద్ర మందుపాతరల మ్యాప్ను విడుదల చేసింది. అమెరికాపై ఒత్తిడి తెచ్చే ఉద్దేశంతోనే ఇరాన్కు చెందిన వార్తా సంస్థలు ఈ మ్యాప్ను ప్రచురించినట్లు భావిస్తున్నారు. ఈ మ్యాప్ ప్రకారం యుద్ధ సమయంలో ఇరాన్కు చెందిన రివల్యూషనరీ గార్డ్ హోర్మూజ్ జలసంధిలో సముద్ర మందుపాతరలను అమర్చినట్లు తెలుస్తోంది. ఈ మ్యాప్లో జలసంధి గుండా ఓడలు ప్రయాణించే మార్గమైన ట్రాఫిక్ సెపరేషన్ స్కీమ్పై పార్సీ భాషలో ప్రమాదకర ప్రాంతం అని ఒక పెద్ద వృత్తాన్ని గీశారు. ఓడలు లారాక్ ద్వీపం సమీపంలో ఇరాన్ ప్రధాన భూభాగానికి సమీపంలో ఉన్న జలాల గుండా ఉత్తరానికి ప్రయాణిస్తాయని పటంలో చూపారు. అయితే సముద్ర భద్రతా సూత్రాలను పాటించడంతో పాటు సముద్ర మందుపాతరలను ఢీకొట్టే ప్రమాదం నుండి తప్పించుకోవడానికి హోర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలు రాకపోకల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ఐఆర్జీని తెలిపింది.

# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

**భారీగా పోలింగ్ శాతం నమోదు**

**అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతం**





**న్యూఢిల్లీ :** అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గురువారం సాయంత్రం 5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. మొత్తం 296 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేరళ, పుదుచ్చేరిలలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగియగా.. అస్సాంలో ఐదు గంటలకే పూర్తయ్యింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలోని 140 నియోజకవర్గాల్లో 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5గంటల వరకు 75శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది. అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్‌గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలోనూ భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా.. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకే 86శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇది మరింత పెరగనుంది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్‌లలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్‌కు అనుమతించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. మే 4వ తేదీన ఈ ఐదు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టడతామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# ఉత్కంఠ పోరులో లక్నోకు విజయం

## గెలుపు ముంగిట కోల్‌కతా బోల్తా





కోల్‌కతా : ఐపీఎల్‌లో ఢిల్లీ, గుజరాత్ మధ్య హోరాహోరీ పోరు మరువకముందే మరో ఉత్కంఠ పోరు అభిమానులను ఊపేసింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య ఆఖరి బంతి వరకూ ఉత్కంఠ రేగిన మ్యాచ్‌లో లక్నోనే విజయం వరించింది. కేకేఆర్ నిర్దేశించిన 182 పరుగుల ఛేదనలో ఒకదశలో 128/7తో ఉన్న ఎల్ఎస్‌జీని ముకుల్ చౌదరి (27 బంతుల్లో 54 నాటౌట్, 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అసాధారణంగా పోరాడి ఒంటిచేత్తో గెలిపించాడు. అయూశ్ బదోని(34 బంతులో 54,7 ఫోర్లు 2సిక్స్‌లు) కూడా లక్నో విజయంలో కీలకపాత్ర పోషించాడు. మొదట లక్నో ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్‌కు వచ్చిన కేకేఆర్.. నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 181 రన్స్ చేసింది. ఈ సీజన్ ఆరంభం నుంచి నిలకడగా ఆడుతున్న అంగ్‌క్రిష్ రఘువంశీ (33 బంతుల్లో 45, 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), కెప్టెన్ అజింక్యా రహానే (24 బంతుల్లో 41, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఆరంభంలో మెరుపులు మెరిపించగా ఆఖర్లో పావెల్ (24 బంతుల్లో 39 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), కామెరూన్ గ్రీన్ (24 బంతుల్లో 32 నాటౌట్, 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించి ఆ జట్టు ప్రత్యర్థి ఎదుట పోరాడగలిగే స్కోరును ఉంచగలిగారు.

### హీరో ముకుల్

ఛేదనలో లక్నో దూకుడుగానే ఆడినా ఇంపాక్ట్ సబ్ వైభవ్ ఐదో ఓవర్లో ఓపెనర్లు మార్క్మ్ (22), మిచెల్ మార్ష్ (15)ను ఔట్ చేసి ఆ జట్టును దెబ్బకొట్టాడు. పంత్ (10), పూరన్ (13) సైతం విఫలమైనా ఇంపాక్ట్ ప్లేయర్ బదోని పోరాడాడు. పంత్‌తో కలిసిమూడో వికెట్ 31రన్స్ జత చేసిన అతడు.. పూరన్‌తో 22 పరుగులు జోడించాడు. ఒకపక్క వికెట్లు పడుతున్నా బదోని ఏకాగ్రత చెదరకుండా ఆడి ఆ జట్టును విజయం దిశగా నడిపించాడు. అయితే హాఫ్‌సెంచరీ తర్వాత బదోనిని అనుకుల్ రాయ్ ఔట్ చేయగా నరైన్.. షమీ (1) ని వెనక్కి పంపాడు. ఈ క్రమంలో లక్నో విజయానికి 4 ఓవర్లలో 54 పరుగులు అవసరమవగా ముకుల్ అద్భుతమే చేశాడు. అరోరా బౌలింగ్‌లో 4, 6 బాదిన అతడు.. కార్తీక్ ఓవర్లో రెండు సిక్స్‌లుకొట్టాడు. గ్రీన్ 19వ ఓవర్లోనూ రెండు సిక్స్‌లు, ఫోర్‌తో రెచ్చిపోవడంతో లక్నోగెలుపు సమీకరణం 6 బంతుల్లో 14కు మారింది. అరోరా వేసిన చివరి ఓవర్లో రెండు సిక్స్‌లు కొట్టిన అతడు..లాస్ట్ బాల్‌కు సింగిల్ తీసి లక్నోకు ఉత్కంఠవిజయాన్ని అందించాడు.

### సంక్షిప్త స్కోర్లు

కోల్‌కతా: 20 ఓవర్లకు 181/4 (రఘువంశీ 45, రహానే 41, దిగ్వేశ్ 1/25, సిద్ధార్థ్ 1/34);

లక్నో: 20 ఓవర్లకు 182/7 (ముకుల్ 54లి, బదోని 54, అనుకుల్ 2/32, వైభవ్ 2/38)

# క్యాప్ కోసం కొట్లాట..




ఐపీఎల్ 2026 సీజన్ ఇప్పుడిప్పుడే అసలైన హీట్ అందుకుంటోంది. లీగ్‌లో 14 మ్యాచ్‌లు ముగిసేసరికి పాయింట్ల పట్టికతో పాటు, ఆరెంజ్ క్యాప్ (అత్యధిక పరుగులు), పర్పుల్ క్యాప్ (అత్యధిక వికెట్లు) రేసు రసవత్తరంగా మారింది. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ రాజస్థాన్ రాయల్స్ యంగ్ సెన్సేషన్ యశస్వి జైస్వాల్ దగ్గర ఉంది. ముంబై ఇండియన్స్‌పై ఆడిన 77 పరుగుల వీరోచిత ఇన్నింగ్స్‌తో ఆయన టాప్ ప్లేస్‌కు చేరుకున్నాడు. కేవలం 3 మ్యాచ్‌ల్లోనే 170 స్ట్రైక్ రేట్‌తో 170 పరుగులు చేసి బ్యాటర్లందరినీ వెనక్కి నెట్టేశాడు. ఇక ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన సమీర్ రిజ్వీ 160 పరుగులతో రెండో స్థానంలో ఉంటే, సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర బ్యాటర్ హెన్రిక్ క్లాసెన్ 145 పరుగులతో మూడో స్థానంలో ఉన్నాడు. విశేషం ఏంటంటే, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 122 పరుగులతో టాప్-4లో నిలిచి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. బౌలింగ్ విభాగంలో రవి బిష్ణోయ్ పర్పుల్ క్యాప్‌ను తన ఆధీనంలో ఉంచుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న ఈ లెగ్ స్పిన్నర్ 3 మ్యాచ్‌ల్లో 7 వికెట్లు పడగొట్టి అగ్రస్థానంలో నిలిచాడు. ప్రసిద్ధ్ కృష్ణ 6 వికెట్లతో గట్టి పోటీ ఇస్తుండగా, రషీద్ ఖాన్, లుంగీ ఎన్గిడి వంటి స్టార్ బౌలర్లు 5 వికెట్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ సీజన్‌లో స్పిన్నర్లు మరియు పేసర్ల మధ్య వికెట్ల వేట పోటాపోటీగా సాగుతోంది. ఈ సీజన్ లో ఇప్పటివరకు ఒక ఇన్నింగ్స్ లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు కేఎల్ రాహుల్ పేరిట ఉంది. గుజరాత్ టైటాన్స్‌పై ఆయన చేసిన 92 పరుగులు హైలైట్‌గా నిలిచాయి, అయితే దురదృష్టవశాత్తు ఆ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కేవలం 1 పరుగు తేడాతో ఓటమిపాలైంది. బౌలింగ్ విషయానికి వస్తే, రవి బిష్ణోయ్ అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. గుజరాత్ టైటాన్స్‌పై 4 ఓవర్లలో 41 పరుగులిచ్చి 4 వికెట్లు తీసి ఈ సీజన్ బెస్ట్ స్పెల్ నమోదు చేశాడు. బ్లెస్సింగ్ ముజరబానీ కూడా ఒక మ్యాచ్‌లో 4 వికెట్లు తీసి తన సత్తా చాటాడు. మొత్తం మీద ఐపీఎల్ 2026 మొదటి 14 మ్యాచ్‌లు చూస్తుంటే యువ ఆటగాళ్లు, అనుభవజ్ఞుల మధ్య పోరు స్పష్టంగా కనిపిస్తోంది. రోహిత్ శర్మ 118 పరుగులతో టాప్-5 లో కొనసాగుతూ ముంబై ఇండియన్స్‌కు భరోసానిస్తున్నాడు. నేడు కోల్‌కతాలో జరగబోయే మ్యాచ్‌తో ఈ లిస్టులో మళ్ళీ మార్పులు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా కేకేఆర్ స్పిన్నర్లు సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి పర్పుల్ క్యాప్ రేసులోకి వస్తారేమో వేచి చూడాలి.

# ఐపీఎల్‌లో సరికొత్త రూల్!

సాధారణంగా ఐపీల్ మ్యాచ్‌ల సమయంలో డగౌట్‌లో ఉండే ఆటగాళ్లు పదే పే మైదానంలోకి రావడం చూస్తూనే ఉంటాం. డ్రింక్స్ అందించడానికో, బ్యాట్లు మార్చడానికో, లేదా కోచ్ చెప్పే సమాచారాన్ని చేరవేయడానికో వస్తూ ఉంటారు. అయితే దీని వల్ల మ్యాచ్ సమయం వృథా అవుతుందని గ్రహించిన బీసీసీ సరికొత్త రూల్స్ తీసుకొచ్చింది. ఇందులో భాగంగా మ్యాచ్ ప్లేయింగ్ కండిషన్స్‌లో మార్పులు చేసింది. బీసీసీఐ తాజాగా ఫ్రాంచైజీలకు పంపిన సమాచారం ప్రకారం... మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇచ్చిన టీమ్ షీట్‌లో చెప్పిన 16 మంది ఆటగాళ్లకు మాత్రమే అంటే 11మంది జట్టు సభ్యులు ఐదుగురు సబ్‌స్టిట్యూట్లకు మాత్రమే మైదానంతో సంబంధం ఉంటుంది. ఈ 16 మందిలో లేని మిగతా స్క్వాడ్ సభ్యులు ఎవరూ కూడా ఆట జరుగుతున్న సమయంలో మైదానంలోకి అడుగు పెట్టడానికి లేదు. సాధారణంగా రిజర్వ్ ప్లేయర్లు డ్రింక్స్ లేదా సమాచారాన్ని తీసుకెళ్తుంటారు. కానీ కొత్త రూల్స్ ప్రకారం టీమ్ షీట్‌లో లేని ఆటగాళ్లు డ్రింక్స్, బ్యాట్లు లేదా ఎలాంటి సందేశాలు పట్టుకొని రావడానికి లేదు. మ్యాచ్ జరుగుతున్న టైంలో కేవలం ఐదుగురు సబ్‌స్టిట్యూట్ ఆటగాళ్లు మాత్రమే మైదానం చుట్టూ తిరగడానికి అనుమతి ఉంటుంది. మిగిలిన వారు కచ్చితంగా డగౌట్‌కే పరిమితం కావాలి. వారు బౌండరీ లైన్, ఎల్ఈడీ అడ్వర్టైజింగ్ బోర్డుల మధ్య తిరగడానికి లేదు. మైదానం లోపల లేదా బౌండరీ పరిసరాల్లో ఉండే సబ్‌స్టిట్యూట్ ఆటగాళ్లు కచ్చితంగా టీమ్ ట్రైనింగ్ బిబ్స్ ధరించాలి. ఇది వారి ఆడుతున్న ఆటగాళ్ల నుంచి వేరుగా గుర్తించడానికి సహాయపడుతుంది. ఈ కొత్త మార్పులు ఇప్పటికే ఉన్న మ్యాచ్ ప్లేయింగ్ కండిషన్స్‌లోని క్లాజ్ 11.5.2, 24. 1.4లకు అదనంగా చేర్చారు. క్లాజ్ 11.5.2 ప్రకారం వికెట్ పడినప్పుడు లేదా బౌండరీ వద్ద మాత్రమే సమయం వృథా కాకుండా డ్రింక్స్ అందించాలి. అంపైర్ల అనుమతి లేకుండా కూల్స్ డ్రింక్స్ మైదానంలోకి తీసుకురాకూడదు. క్లాజ్ 24.1.4 ప్రకారం మ్యాచ్‌లో ఆడని ఆటగాళ్లు మైదాన ప్రాంతంలో ఉన్నప్పుడు తప్పనిసరిగా బిబ్స్ ధరించాలని స్పష్టం చేస్తుంది. ఈ రూల్ వల్ల జట్ల వ్యూహాలై ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా క్లిష్ట సమయంలో డగౌట్ నుంచి ఆటగాళ్లు సందేశాలు పంపడం ఇప్పుడు కొంత కష్టతరం కావచ్చు. కేవలం నిర్ణీత 16 మంది ద్వారానే కమ్యూనికేషన్ జరగాల్సి ఉంటుంది. ఇప్పటికే ఈ ఆదేశాలను ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ అన్ని ఫ్రాంచైజీలకు చేరవేసింది.



# ఒడుదొడుకులు ఎదురైతే భరించడం కష్టంగా ఉంటుంది

భారత క్రికెట్‌లో మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ ఒక ఫైటర్. భయంకరమైన క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూనే 2011 వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ టోర్నీలో మ్యాచ్ మ్యాచ్‌కూ యువీ ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. రోజులు గడుస్తున్న కొద్దీ అనారోగ్యానికి గురయ్యాడు. అయినప్పటికీ భారత్ కోసం ఆడి 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాడు. అవి యువీ జీవితంలో అత్యంత క్లిష్టమైన రోజులు. అయితే ఆ పరిస్థితులను యువీ తాజాగా గుర్తుచేసుకున్నాడు. తనకు క్యాన్సర్ ఉందని ఎలా గుర్తించాడో వివరంగా చెప్పాడు. ఈ మేరకు మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్‌తో జరిగిన ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడాడు.మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ రిటైర్మెంట్ తర్వాత భారత్ తరపున టెస్టులు ఆడాలని ఆశించినట్లు యువరాజ్ తెలిపాడు. అప్పటికే టెస్టుల్లో యువీ అరంగేట్రం చేసినప్పటికీ జట్టులో సుస్థిర స్థానం కోసం చాలా ఏళ్లు ఎదురుచూశాడు. అలాంటి సమయంలో తనకు వెస్టిండీస్-ఇంగ్లాండ్ పర్యటనలో అవకాశం వచ్చింది. దీంతో ఆ అవకాశాన్ని ఏ పరిస్థితుల్లోనూ వదులుకోకూడదని నిర్ణయించుకున్నట్లు చెప్పాడు. అయితే వరల్డ్‌కప్ టోర్నీ ముగిసిన తర్వాత పరిస్థితి విషమించిందని, సరిగ్గా అప్పుడే తన క్యాన్సర్ పరిస్థితి గురించి డాక్టర్ నితేశ్ రోహత్గి వివరించారని అన్నాడు.'మన కెరీర్ ఉన్నత శిఖరాల్లో ఉన్నప్పుడు ఒడుదొడుకులు ఎదురైతే భరించడం కష్టంగా ఉంటుంది. ఒక క్రీడాకారుడిగా, ఎప్పుడూ అనారోగ్యం గురించి ఆలోచించము. కానీ ప్రపంచకప్ ముగిసిన కొద్దికాలానికే పరిస్థితి విషమించింది. కాలక్రమేణా క్రికెట్ ఆడుతుండగానే నా ఆరోగ్యం క్షీణించడం మొదలైంది. అదే సమయంలో గంగూలీ రిటైర్మెంట్‌తో నాకు జట్టులో స్థానం లభించింది. ఏది ఏమైనా ఆ ఛాన్స్ వదులుకోవద్దని ఫిక్స్ అయ్యాను. అయితే అప్పుడే నా అనారోగ్యం గురించి మా డాక్టర్ నితేశ్ వివరించాడు' నా స్కానింగ్?లను పరిశీలించిన అతడు నా గుండె- ఊపిరితిత్తుల మధ్య ఒక కణితి ఉందని, నేను అలాగే క్రికెట్‌లో కొనసాగితే గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని చెప్పాడు. అంతేకాకుండా కీమోథెరపీ చికిత్స చేయించుకోకపోతే నేను మహా అయితే ఇంకో 3 నుంచి 6 నెలలే బతికే అవకాశం ఉందని అన్నాడు. దీంతో దీనిపై లోతుగా ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆ క్షణం నేను గ్రహించాను' అని యువరాజ్ చెప్పాడు. అలా తనకు క్యాన్సర్ ఉందని గుర్తించినట్లు వివరించాడు. కాగా, టెస్టుల్లో యువీ 2003లో అరంగేట్రం చేశాడు. కెరీర్?లో మొత్తం 40 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 1900 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే బౌలింగ్‌లో 9 వికెట్లు కూల్చాడు. ఇక 2012లో ఇంగ్లాండ్‌తో తన కెరీర్‌లో ఆఖరి టెస్టు మ్యాచ్ ఆడాడు. ఇందులో రెండు ఇన్నింగ్స్?ల్లో 32, 11 పరుగులు చేశాడు.

# ఢిల్లీ క్యాపిటల్స్‌ను ముంచిన ఐపీఎల్ రూల్..

ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. గెలవాల్సిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో కేవలం 1 పరుగు తేడాతో ఢిల్లీ ఓడిపోయింది. అయితే, ఈ ఓటమికి కేవలం ఆటగాళ్ల ప్రదర్శన మాత్రమే కాదు, ఐపీఎల్‌లోని ఒక విచిత్రమైన నియమం కూడా కారణమని ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. మాజీ క్రికెటర్లు సైతం ఈ నిబంధనపై మండిపడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్ 10వ ఓవర్లో ఒక వింత సంఘటన జరిగింది. నితీష్ రాణా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఎల్బీడబ్ల్యూ అప్పీల్ రావడంతో అంపైర్ అవుట్ ఇచ్చాడు. అయితే, ఆ సమయంలో రాణా ఒక పరుగు పూర్తి చేశాడు. కానీ నితీష్ రాణా రివ్యూ తీసుకోగా, బంతి గ్లోవ్స్‌కు తగిలిందని తేలింది. డీఆర్ఎస్‌లో అంపైర్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని నాటౌట్ ప్రకటించాడు. ఇక్కడే అసలు సమస్య మొదలైంది. ఐసీసీ నియమం ప్రకారం అంపైర్ అవుట్ అని వేలు ఎత్తగానే ఆ బంతి డెడ్ అయినట్లు లెక్క. దీంతో రాణా తీసిన ఆ ఒక్క పరుగును స్కోరు బోర్డులో చేర్చలేదు. ఒకవేళ ఆ రన్ ఇచ్చి ఉంటే మ్యాచ్ టై అయ్యేది లేదా ఢిల్లీ గెలిచేది. ఈ నిబంధనను మార్చాలని ఎప్పటి నుంచో మొత్తుకుంటున్నా, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ పట్టించుకోకపోవడం ఇప్పుడు ఢిల్లీకి శాపంగా మారింది. కేవలం రూల్ మాత్రమే కాదు, ఆఖరి ఓవర్లో డేవిడ్ మిల్లర్ తీసుకున్న నిర్ణయం కూడా అందరినీ విస్మయానికి గురిచేసింది. ఢిల్లీ గెలవాలంటే చివరి ఓవర్లో 13 పరుగులు కావాలి. మిల్లర్ అప్పటికే మంచి ఊపులో ఉన్నాడు. చివరి రెండు బంతులకు 2 పరుగులు అవసరమైన దశలో.. ప్రసిద్ధ్ కృష్ణ వేసిన ఐదో బంతిని మిల్లర్ ఆడాడు. కానీ విచిత్రంగా ఆయన పరుగు తీయడానికి నిరాకరించాడు. తనే స్ట్రైకింగ్‌లో ఉండి చివరి బంతికి ఫోర్ లేదా సిక్స్ కొట్టి గెలిపించాలనే అతివిశ్వాసంతో ఆయన పరుగు తీయలేదు. కనీసం ఆ రన్ తీసుంటే స్కోరు సమమయ్యేది. చివరి బంతికి 2 పరుగులు కావాలి. మిల్లర్ కనీసం బంతిని తాకలేకపోయాడు. కనీసం బై రన్ తీసి మ్యాచ్‌ను టై చేద్దామని నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న కుల్దీప్ యాదవ్ వేగంగా పరిగెత్తాడు. కానీ వికెట్ కీపర్ జోస్ బట్లర్ అప్రమత్తంగా ఉండి కుల్దీప్‌ను రన్ అవుట్ చేశాడు. దీంతో గెలుపు ముంగిట ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ ఒక్క పరుగు తేడాతో ఓటమిని చవిచూసింది. 210 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చివరి వరకు పోరాడినప్పటికీ, అదృష్టం ఢిల్లీ వైపు లేదు. ఈ మ్యాచ్ ఫలితం తర్వాత ఐపీఎల్ నిబంధనలపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అంపైర్ తప్పుడు నిర్ణయం వల్ల ఒక పరుగు కోల్పోవడం ఏ రకమైన న్యాయమని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ప్రముఖ స్టాండప్ కమెడియన్ అభిజిత్ గంగూలీ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు. ఆటగాళ్ల కష్టానికి ఫలితం దక్కకుండా ఇలాంటి సాంకేతిక నిబంధనలు అడ్డురావడం క్రికెట్ స్ఫూర్తికే విరుద్ధమని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

# ఎమోషన్‌తో యాక్షన్ లోకి దిగిపోయే 'డెకాయిట్'




యాక్షన్ థ్రిల్లర్ సినిమాలతో ఎక్కువ మార్కులు కొట్టేసే హీరోల జాబితాలో అడివి శేష్ పేరు తప్పకుండా కనిపిస్తుంది. ఈ జోనర్ పై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టడం .. ఆ తరహా పాత్రలలో రాణించడమే అందుకు కారణమని చెప్పుకోవాలి. ఆయన హైట్ .. ఫిట్ నెస్ .. చురుకైన చూపులు .. ఈ తరహా పాత్రలకు ప్రధానమైన బలంగా నిలుస్తున్నాయి. అలాంటి అడివి శేష్ తాజా చిత్రంగా రూపొందినదే 'డెకాయిట్'. 'ఒక ప్రేమకథ' అనేది ట్యాగ్ లైన్. షానియల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాకి, సుప్రియ యార్లగడ్డ నిర్మాతగా వ్యవహరించారు. అడివి శేష్ జోడీగా మృణాల్ ఠాకూర్ కనిపించనుంది. ఇక విలన్ పాత్రలో అనురాగ్ కశ్యప్ నటన ఈ సినిమాకి హైలైట్ గా నిలుస్తుందనే టాక్ బలంగా వినిపిస్తోంది. ఇతర కీలమైన పాత్రలలో ప్రకాశ్ రాజ్ .. సునీల్ .. కామాక్షి భాస్కర్ల కనిపించనున్నారు. లవ్ .. యాక్షన్ .. ఎమోషన్ ప్రధానంగా నడిచే ఈ సినిమా, రేపు థియేటర్లకు రానుంది. కరోనా కాలంలో .. ఆసుపత్రి మాఫియా నేపథ్యంలో ఈ కథ నడుస్తుందని చెబుతున్నారు. ఆసుపత్రులు డిమాండ్ చేసిన డబ్బును సంపాదించడం కోసమే హీరో డెకాయిట్ గా మారతాడని అంటున్నారు. యాక్షన్ కీ .. ఎమోషన్ కి మధ్య నడిచే సున్నితమైన లవ్ స్టోరీ యూత్ ను ఆకట్టుకుంటుందని చెబుతున్నారు. విజువల్స్ పరంగా .. నేపథ్య సంగీతం పరంగా ఈ సినిమా ఆడియన్స్ కి ఒక గొప్ప ఫీలింగ్ ను కలిగిస్తుందని అంటున్నారు. ఈ సినిమాతో అడివి శేష్ కి మరో హిట్ దొరుకుతుందేమో చూడాలి.

# నేహా శర్మ అందాల విందు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన 'చిరుత' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన నేహా శర్మ, తన గ్లామర్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో వెస్టర్న్ అవుట్‌ఫిట్‌లో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. వయసు పెరుగుతున్నా కొద్దీ తన ఫిట్‌నెస్‌తో మరింత యంగ్‌గా, ఆకర్షణీయంగా కనిపిస్తూ కుర్రకారును మంత్రముగ్ధులను చేస్తోంది. ఈ ఫోటోలతో పాటు ఆమె ఇచ్చిన క్రేజీ క్యాప్షన్ కూడా అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటూ వైరల్ అవుతోంది. ఆ విశేషాలు చూద్దాం.. నేహా శర్మ తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలలో చాలా బోల్డ్‌గా కనిపిస్తోంది. ఆమె ధరించిన వెస్టర్న్ డ్రెస్ తన గ్లామర్‌ను మరింత ఎలివేట్ చేస్తోంది. ముఖ్యంగా తన టోన్డ్ లెగ్స్ కనిపించేలా ఆమె ఇచ్చిన స్టిల్స్ నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. ఈ ఫోటోలకు ఆమె "వైల్డ్లీ డెల్యూషనల్.. అండ్ ఐ లైక్ ఇట్ లైక్ దట్" అంటూ ఒక ఆసక్తికరమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే వేల సంఖ్యలో లైకులు, కామెంట్లు వచ్చి చేరాయి. ఆమె స్టైలింగ్ చూస్తుంటే ఫ్యాషన్ విషయంలో నేహాకు సాటి ఎవరూ లేరనిపిస్తోంది.






# ఐఎన్సీఏ అవార్డుల ప్రకటన..

## ఉత్తమ నటులుగా నాగచైతన్య

భారతీయ సినీ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వేదికగా అవతరించిన ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ (×చీజూ), తన తొలి అవార్డుల విజేతలను ప్రకటించింది. మొత్తం 12 భాషలు, 12 సినిమా పరిశ్రమల నుంచి వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జ్యూరీ ప్యానెల్ ఎంపిక చేసింది. ముఖ్యంగా తెలుగు విభాగంలో నాగచైతన్య 'తండేల్' చిత్రానికి గాను ఉత్తమ నటుడిగా నిలవడం విశేషం.

ప్రధాన విభాగాల్లో విజేతల వివరాలు:

తెలుగు సినీ విజేతలు: ఉత్తమ నటుడు: నాగ చైతన్య (తండేల్)

ఉత్తమ నటి: రష్మిక మందన్న (ది గర్ల్‌ఫ్రెండ్)

ఉత్తమ దర్శకుడు: అనిల్ రావిపూడి (సంక్రాంతికి వస్తున్నాం)

ఉత్తమ చిత్రం: మిరాయి సూపర్ యోధా

ఈ అవార్డుల ప్రదానోత్సవం ఏప్రిల్ 16న ముంబైలో వైభవంగా జరగనుంది. దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రముఖులు, నటులు, సాంకేతిక నిపుణులు ఈ వేడుకలో పాల్గొననున్నారు. భారతీయ సినిమా ఐక్యతను చాటిచెప్పేలా ఈ అకాడమీని రూపొందించడం విశేషం.



# ఆయన వల్లే నేను ఇంత ధైర్యంగా ఉన్నాను: సమంత

నటి సమంత తన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితం గురించి పంచుకున్న భావోద్వేగపూరిత వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఎన్నో సవాళ్లను దాటుకుని కెరీర్‌లో దూసుకుపోతున్న సమంత, తన భర్త రాజ్ నిడమోరు తన జీవితంలో ఎంతటి కీలక పాత్ర పోషించారో వివరిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. తన జీవితంలోని ఒడిదుడుకుల సమయంలో రాజ్ తనకు అండగా నిలిచారని సమంత పేర్కొన్నారు. "నేను ఈ రోజు ఇంత ధైర్యంగా ఉండటానికి, ఒక మంచి నటిగా ఎదగడానికి ప్రధాన కారణం ఆయనే" అని ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. తనలోని నైపుణ్యాన్ని మెరుగుపరచడంలో రాజ్ నిరంతరం ప్రోత్సహిస్తారని వెల్లడించారు. తామిద్దరం వృత్తిపరమైన పనులే కాకుండా, వం-్కవుట్స్ వంటి వ్యక్తిగత పనులను కూడా కలిసే చేస్తామని సమంత చెప్పారు. ఒక్క రోజు కూడా ఆయనకు దూరంగా ఉండలేనంతగా తమ మధ్య అనుబంధం ఉందని తన ప్రేమానురాగాలను చాటుకున్నారు. ప్రస్తుతం సమంత.. రాజ్ నిర్మాణంలో వస్తున్న 'మా ఇంటి బంగారం' అనే సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటూనే, తన విజయానికి మూలస్తంభంగా నిలిచిన భర్త గురించి సమంత గొప్పగా చెప్పడం ఆమె అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. వీరి జోడీ వృత్తిపరంగా, వ్యక్తిగతంగా మరిన్ని విజయాలు అందుకోవాలని నెటిజన్లు ఆకాంక్షిస్తున్నారు.



# గ్లామర్ లుక్ లో హీట్ పెంచిన అమైరా దస్తూర్

ముంబై భామ అమైరా దస్తూర్ తన క్యూట్ లుక్స్‌తోనే కాకుండా, గ్లామరస్ ఫోటోషూట్‌లతో నెట్టింట ఎప్పుడూ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా ఉంటుంది. మోడలింగ్ నుంచి వెండితెరకు పరిచయమైన ఈ సుందరి, తెలుగులో 'మనసుకు నచ్చింది', 'రాజుగాడు' వంటి చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా గోల్డెన్ కలర్ అవుట్‌ఫిట్‌లో మెరిసిపోతూ అమైరా షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.ఇక వెళుతూ వెళుతూ తన అందం అనే మెరుపులను అక్కడ వదిలి వెళ్తున్నానంటూ ఆమె ఇచ్చిన క్యాప్షన్ అభిమానులను మెస్మరైజ్ చేస్తోంది. సినిమాల్లో కంటే సోషల్ మీడియాలోనే అమైరాకు ఫాలోయింగ్ చాలా ఎక్కువ. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫోటోలను, వెకేషన్ పిక్స్‌ను షేర్ చేస్తూ ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉంటుంది. తాజాగా ఆమె పంచుకున్న గోల్డెన్ కలర్ డ్రెస్ ఫోటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. "నేను ఎక్కడికి వెళ్లినా కొంచెం మెరుపును వదిలి వెళ్తాను" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఇక ఈ ఫోటోలలో ఆమె మెరిసిపోతున్న తీరు చూస్తుంటే, దేవకన్య దిగి వచ్చిందా అన్నట్లుగా ఉందని ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు.

# మెరుగైన వైద్యం అందించాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ వారోత్సవాలు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ.**




సిరిసిల్ల, ఏప్రిల్ -09 జనత న్యూస్.జిల్లాలోని అన్ని ప్రభుత్వ దవాఖానల్లో రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలి లో భాగంగా 99 రోజుల కార్యాచరణలో వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గురువారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యా ర్యాలీ ప్రారంభించారు. అంబేద్కర్ చౌక్ నుంచి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా అన్ని ప్రభుత్వ దవాఖానల్లో రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని, రోగులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ఇంకా మెరుగైన వైద్య సేవల కోసం కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రులకు రెఫర్ చేయాలని ఆదేశించారు. ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ఎయిడ్స్ నియంత్రణపై అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వేములవాడ ఏరియా ఆసుపత్రి, అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. నిర్ధారణ పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్యం, మందులు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

ట్రాన్స్ జెండర్స్ కోసం ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రజిత, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దామన్న ఆశయాలను కొనసాగిస్తాం

**ఏడాదిలో జమ్మికుంటలో మరో విగ్రహం**

**సదాశివపల్లెలో మాజీ మంత్రి దామోదర్ రెడ్డి కాంస్య విగ్రహా ఏర్పాటు**

**ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి, గంగుల**



తిమ్మాపూర్, జనతా న్యూస్ : మాజీ మంత్రి, దివంగనేత ముద్దసాని దామోదర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, గంగుల కమలాకర్, కరీంనగర్ కార్పోరేషన్ చైర్మన్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్లు సత్తు మల్లేశం, అన్నయ్యలతోపాటు హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్ బాబుతో కలిసి కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని సదాశివపల్లి చౌరస్తాలో మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా కాంస్య విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. అనంతరం అల్గునూర్ లోని ప్రైవేటు ఫంక్షన్ హాలులో జరిగిన సమావేశంలో దామోదర్ రెడ్డి అభిమానుల సమక్షంలో నేతలు రెండు నిమిషాల పాటు మౌనం పాటించిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణారావు మాట్లాడుతూ తెలుగుదేశం రాష్ట్ర నాయకత్వంలో పదవులు అనుభవించి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో కమలాపూర్ నియోజకవర్గానికి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షునిగా, ఉమ్మడి రాష్ట్రంలో మాజీ మంత్రిగా పని చేసిన నేత దామోదర్ రెడ్డి శిష్యులుగా పని చేసి ఎంతో మంది ఎమ్మెల్యేలు అయ్యారని, అందులో తాను ఒక్కడినని తెలిపారు. ఆయన ఆశయాల సాధన కోసం అభిమానులుగా తాము కృషి చేస్తూ ఆయన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఆయన హాయాంలో కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో స్థానం లేకుండా పోయిందని అన్నారు. వచ్చే ఏడాదిలోగా హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్ బాబు సహకారంతో జమ్మికుంటలో దామోదర్ రెడ్డి విగ్రహాన్ని మరొకటి ఏర్పాటు చేస్తామని తెలిపారు. దామోదర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ టీడీపీ నాయకుడిగా జిల్లాను దామోదర్ రెడ్డి శాషించినారని తెలిపారు. ఆయన మార్గదర్శకులుగా ఉంటాడని, అందుకే విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయన చేసిన అభివృద్ధి హుజురాబాద్ లో కనిపిస్తుందని, ఆయన కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ, ఉన్న నాయకులను కాపాడుకుంటూ పార్టీని ముందుకు తీసుకెళ్లినారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కరీంనగర్ కార్పోరేషన్ చైర్మన్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్లు సత్తు మల్లేశం, అన్నయ్య, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్ బాబుతో విధ పార్టీల నాయకులు బండారి రమేష్, రావుల రమేష్, తాళ్లపల్లి శేఖర్ గౌడ్, ఆకుల నర్సయ్య, మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, కంది అశోక్ రెడ్డి, దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫలితాల్లో మోడల్‌గా నిలవాలి

**మండలంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆకస్మిక తనిఖీ**

**జడ్‌పిహెచ్ఎస్, ముల్కనూర్ మోడల్ స్కూల్ సందర్శన**

**బోధన స్థాయి, వసతులపై అధికారులను ప్రశ్నించిన కలెక్టర్**

**పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశాలు**

**జిల్లాకు ఆదర్శంగా నిలిచేలా ఫలితాలు సాధించాలని విద్యార్థులకు పిలుపు**



చిగురుమామిడి,జనత న్యూస్: జిల్లాలో విద్యా ప్రమాణాల పెంపులో ఎలాంటి రాజీ పడబోమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. ఫలితాల్లో జిల్లాను ఆదర్శంగా నిలబెట్టేలా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు.గురువారం చిగురుమామిడి మండలంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యా పరిస్థితులపై అధికారులను ప్రశ్నించారు. పాఠశాల విస్తీర్ణం, విద్యార్థుల సంఖ్య, బోధన విధానం, అందుబాటులో ఉన్న వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ముల్కనూర్ గ్రామంలోని మోడల్ స్కూల్‌ను సందర్శించారు.అక్కడ విద్యార్థులతో నేరుగా మాట్లాడి చదువు, పరీక్షల సిద్ధత, వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాల భవన సముదాయం, పరిసరాల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్ ఎలాంటి పెండింగ్ పనులు ఉన్నా వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముల్కనూర్ మోడల్ స్కూల్ ఫలితాల్లో సరికొత్త చరిత్ర సృష్టించాలని, జిల్లాకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యంతో కష్టపడి చదివి అగ్రస్థానాల్లో నిలవాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల ప్రతిభే రాష్ట్ర భవిష్యత్తుకు బలం అని పేర్కొన్నారు.ఈ పర్యటనలో ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, తహసీల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సోషల్ స్టడీస్ ఒలింపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థుల సత్తా




కరీంనగర్, ఏప్రిల్ 09: అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు అంతర్జాతీయ సోషల్ స్టడీస్ ఒలింపియాడ్‌లో విశేష ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కొత్తపల్లిలోని పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సాంఘిక శాస్త్రంపై లోతైన అవగాహన పెంపొందించుకొని, విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేయాలని సూచించారు. సాంఘిక శాస్త్రం పోటీ పరీక్షల్లో విజయాలకు దోహదపడటమే కాకుండా సామాజిక అవగాహన పెంపొందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సిల్వర్ జోన్ ఫౌండేషన్ నిర్వహించిన అంతర్జాతీయ సోషల్ స్టడీస్ ఒలింపియాడ్‌లో పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు బంగారు, రజత పతకాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులలో కోలా అతిథి కిషన్, వి. వేద విహార్, బి. కార్తికేయ గౌడ్, విగ్నేష్, హెచ్. శ్రీహాన్, చైతన్య తదితరులు ఉన్నారు. విజేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తుంగ గడ్డి తొలగించాలని వినతి



హుస్నాబాద్,జనత న్యూస్: పట్టణంలోని నాగులమ్మ రోడ్ పక్కన ఉన్న ఖాళీ పొలంలో పెరిగిన తుంగ గడ్డిని వెంటనే తొలగించాలని కోరుతూ సిద్దిపేట రోడ్‌కు చెందిన కాలనీ వాసులు గురువారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. సుమారు 20 ఎకరాల్లో పెరిగిన తుంగ గడ్డి పూత గాలిలో ఎగిరి ఇళ్లలోకి చేరి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోందని తెలిపారు. శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చిత్తరి పద్మ రవీందర్, 17వ వార్డు కౌన్సిలర్ గాదపాక రవీందర్, బీఆర్ఎస్ నాయకులు అయిలేని మల్లికార్జున రెడ్డి, దొంతబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న భవన నిర్మాణ కార్మిక సంఘం మండల సమావేశం

**17 గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు పెద్దఎత్తున హాజరుకావాలి**

**కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్మికులకు అన్యాయం జరుగుతోందని విమర్శ**

**పెండింగ్ క్లెయిమ్‌లు వెంటనే చెల్లించాలని డిమాండ్**



చిగురుమామిడి,జనత న్యూస్: ఈ నెల 24న చిగురుమామిడి మండల కేంద్రంలో నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం మండల సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు గందె కొమురయ్య, ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.మండలంలోని 17 గ్రామాల నుండి సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ప్రైవేటుపరం చేయాలని కుట్ర చేస్తోందని వారు ఆరోపించారు. కార్మికుల కోసం పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును బలహీనపరచే చర్యలు తీసుకుంటోందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించడం ద్వారా కార్మికులకు నష్టం జరుగుతోందని విమర్శించారు. సీఏసీ సెంటర్ల పేరుతో రక్త పరీక్షలు చేయించుకోకపోతే కార్డులు రద్దు చేస్తామని బెదిరించడం అన్యాయమని పేర్కొన్నారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.'మీసేవ'లో అమలు చేస్తున్న తంబు విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలని కోరారు. కార్మికుల సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 24న జరిగే మండల సమావేశానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పిట్టల తిరుపతి, జనుల కనకయ్య, పెనుకుల సదానందం, జిల్లెల్ల రమేష్, చిట్టెల మల్లేష్, అనూవోజు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## మంచు పర్వతాల్లో బీఎస్ఎఫ్ సేవలు అద్వితీయం: కేంద్ర మంత్రి బండి సంజయ్

శ్రీనగర్, ఏప్రిల్ 10: మంచు పర్వతాలు, క్లిష్టమైన వాతావరణ పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్న బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) సిబ్బంది సేవలు అద్వితీయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. ఆపరేషన్ సింధూర్‌లో బీఎస్ఎఫ్ జవాన్లు ప్రదర్శించిన ధైర్యసాహసాలు దేశానికి గర్వకారణమని తెలిపారు. జవాన్ల భద్రత తమ కర్తవ్యమని, కేంద్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా శ్రీనగర్‌లోని బీఎస్ఎఫ్ క్యాంపస్ (ఎస్‌హెచ్‌క్యూ)లో ఐజీ అశోక్ యాదవ్‌తో పాటు ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాశ్మీర్‌లో బీఎస్ఎఫ్ అందిస్తున్న సేవలు, ఎదురవుతున్న సవాళ్లు, ఆపరేషన్ సింధూర్‌లో జవాన్ల పాత్రను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. సముద్ర మట్టానికి 15,500 అడుగుల ఎత్తులో మంచుతో కప్పబడి ఉన్న ప్రాంతాల్లో కూడా జవాన్లు విధులు నిర్వహిస్తున్న విషయాన్ని అధికారులు తెలియజేశారు. మంచు తుఫాన్లు, తీవ్ర చలి, అనూహ్య వాతావరణ పరిస్థితులను తట్టుకుని కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్న జవాన్ల ధైర్యసాహసాలను మంత్రి ప్రశంసించారు. కనీస సౌకర్యాలు లేకపోయినా సమర్థవంతంగా సేవలందిస్తున్న బీఎస్ఎఫ్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కేంద్ర మంత్రి శ్రీనగర్‌లోని ప్రసిద్ధ తులిప్ గార్డెన్‌ను సందర్శించారు. రంగురంగుల పూలతో అలరారుతున్న తోటను పరిశీలించి, దాని చరిత్రను తెలుసుకున్నారు. ప్రతి సంవత్సరం నెలరోజుల పాటు తెరిచి ఉంచే ఈ తోటను దర్శించేందుకు లక్షలాది మంది పర్యాటకులు వస్తారని అధికారులు తెలిపారు. తరువాత మంత్రి శ్రీనగర్‌లోని ప్రసిద్ధ దల్ లేక్‌ను సందర్శించి, కొద్దిసేపు బోటులో ప్రయాణించారు. భారీ భద్రత మధ్య ఈ పర్యటన కొనసాగింది.

## ప్రజల మెప్పు పొందేలా వైద్య సేవలందించాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



చిగురుమామిడి,జనత న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించి వారి మెప్పు పొందినప్పుడే వైద్యులకు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు.గురువారం ఆమె చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపీ గది, ఫార్మసీ సహా వివిధ విభాగాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవలు అందుతున్న తీరును, ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.వైద్యులు, సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్.. రోగుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.నిరుపేదలకు మెరుగైన చికిత్స అందించడం ద్వారా ప్రభుత్వ వైద్య రంగంపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతుందన్నారు.అనంతరం పక్కనే ఉన్న పల్లె దవాఖానను సందర్శించిన ఆమె, అక్కడ మందుల నిల్వలను తనిఖీ చేశారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, తహసీల్దార్ రమేష్, స్థానిక వైద్యాధికారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయ వేలం పాటలు

### భారీగా పెరిగిన ఆదాయం




హుస్నాబాద్,జనత న్యూస్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆదాయ వేలం పాటలు నిర్వహించారు. ఆలయ ఈఓ పి. కిషన్ రావు సమక్షంలో జరిగిన ఈ వేలంలో వివిధ విభాగాల ద్వారా ఆలయానికి భారీగా ఆదాయం వచ్చింది. ముఖ్యంగా భక్తులు సమర్పించిన చీరలు, కనుములు సేకరించి అమ్ముకునే హక్కును రూ. 4.32 లక్షలకు, మిశ్రమ బియ్యం సేకరణను రూ. 3.22 లక్షలకు, పచ్చి కొబ్బరి ముక్కల సేకరణను రూ. 1.23 లక్షలకు, ప్రసాదాల విక్రయ హక్కును రూ. 1.23 లక్షలకు గుత్తేదారులు వేలం ద్వారా దక్కించుకున్నారు.మరోవైపు ఆలయ అవసరాల కోసం పందిళ్లు వేసే టెండర్‌ను ఆరు వేల రూపాయలకు ఖరారు చేశారు. అయితే టెంకాయలు, పూజా సామగ్రి విక్రయం, విద్యుత్ అలంకరణ, పారిశుద్ధ్యం వంటి కొన్ని విభాగాల వేలం పాటలు అనివార్య కారణాల వల్ల వాయిదా పడ్డాయి. వీటిని తిరిగి ఈ నెల 16న నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ కమిటీ సభ్యులు, అర్చకులు, వ్యాపారులు పాల్గొన్నారు.

# బాల్యం భద్రంగా ఉంటేనే దేశ భవిష్యత్తు బలంగా ఉంటుంది: మేయర్ కొలగాని శ్రీనివాస్





కరీంనగర్, ఏప్రిల్ 10: బాల్యం భద్రంగా ఉన్నప్పుడే దేశ భవిష్యత్తు బలంగా ఉంటుందని నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ టీఎన్జీవో భవన్‌లో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లు, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీడిపివో సబితా సమక్షంలో అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు మేయర్ తన చేతుల మీదుగా 175 మొబైల్ ఫోన్లు, 17 రిట్రోఫిట్టెడ్ మోటార్ వాహనాలను పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ పిల్లలకు గ్రోత్ డ్రైవ్ నిర్వహించి బహుమతులు అందజేశారు. చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. పోషణ అభియాన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలోని 35 అంగన్‌వాడీ కేంద్రాలకు వసతుల కోసం ఒక్కొక్కటికి లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.35 లక్షలు విడుదల చేసి అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలును డిజిటల్ పద్ధతిలో నమోదు చేసేందుకు టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు అందజేశామని తెలిపారు. దివ్యాంగుల స్వయం ఉపాధి, ప్రయాణ సౌకర్యం కోసం రిట్రోఫిట్టెడ్ మోటార్ వాహనాలు అందించడం జరిగిందన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది ఆధునిక సాంకేతికతను వినియోగించి శిశువుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పోషణ అభియాన్ యాప్ ద్వారా పిల్లల వివరాలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సమాచారం, పిల్లల ఎత్తు-బరువు వివరాలు నమోదు చేయడం సులభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, సీడిపివో సబితా, అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, ఏప్రిల్ 10: కరీంనగర్ జిల్లాను మాదకద్రవ్యాల నిర్మూలనలో ఆదర్శంగా నిలపాలని, అందరూ కలిసికట్టుగా ఈ దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సమావేశానికి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మరియు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. జిల్లాలోని పాఠశాలలు, విద్యాసంస్థల్లో విద్యార్థులకు డ్రగ్స్, మద్యపానం, ధూమపానం వంటి మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పోలీస్, ఎక్సైజ్, మహిళా శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పని చేస్తూ డ్రగ్స్ నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని తెలిపారు. వైద్యుల చీటీ లేకుండా మత్తు మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టాలని పోలీస్, ఎక్సైజ్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఇటీవల ఐదు కేసులు నమోదు చేసి, పదిమందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. విద్యాసంస్థల సమీపంలో పాన్ షాపులు, సిగరెట్ దుకాణాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డ్రగ్స్ అమ్మకం, వినియోగం, రవాణాలో పాల్గొనే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి, యాంటీ నార్కోటిక్స్ టీం ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




### డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, ఏప్రిల్ 10: డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేసి ఇళ్లను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.

గురువారం కరీంనగర్ నగరంలోని గాంధీనగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల బ్లాక్‌లను కలెక్టర్ పరిశీలించారు. ఇళ్ల నిర్మాణంలో ఇంకా మిగిలి ఉన్న పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాలెన్స్ వర్క్‌ను వెంటనే పూర్తి చేసి ఇళ్లను అన్ని విధాలుగా సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి బ్లాక్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహ చారి మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలి: సీఎస్ రామకృష్ణారావు

కరీంనగర్, ఏప్రిల్ 10: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంలా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమం అమలుపై గురువారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. వాహనాల సంఖ్య పెరగడం, అతి వేగం ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశాలు నిర్వహించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఏప్రిల్ 13 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్-అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు, అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు భద్రత ప్రమాణాలు, పిల్లలకు రోడ్డు భద్రతపై అవగాహన, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రచార కార్యక్రమాలు, గోల్డెన్ అవర్ అత్యవసర శిక్షణ, ట్రాఫిక్ ఉల్లంఘనదారులకు కౌన్సెలింగ్ వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో పాదచారులు, ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా బాధితులవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అవగాహన కార్యక్రమాలు అత్యవసరమని పేర్కొన్నారు. గత మూడు నెలల్లో రోడ్డు భద్రత చర్యల్లో పురోగతి సాధించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, డీటీఓ శ్రీకాంత్ చక్రవర్తి, డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com